


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 11 జూన్ 2025

పేజీలు - 09


# ఎమ్మెల్యేలకు.. ఆఫీసులు!




ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రణాళిక

## రెండో ఏడాదిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పాలనా సంస్కరణలు

## దూకుడు పెంచాలని సీఎం చంద్రబాబు నిర్ణయం

## జిల్లా యూనిట్‌గా ప్రత్యేక యాక్షన్‌ప్లాన్

## మండలాల వారీగా రోడ్ మ్యాప్

## నియోజక వర్గ కేంద్రాల్లో స్వర్ణాంధ్ర కార్యాలయాలు

## ప్రత్యేక అధికారుల నియామకం

**కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుని రెండవ ఏడాదిలోకి అడుగుపెడుతోంది. ఈ క్రమంలో పాలన సంస్కరణలు తీసుకురావడంతో పాటు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాను యూనిట్‌గా తీసుకుని యాక్షన్‌ప్లాన్, విజన్ డాక్యుమెంట్ తయారు చేయడంతో పాటు మండలాల వారీగా కూడా రోడ్‌మ్యాప్ రూపొందిస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు మరింత చేరువయ్యేలా.. అందుబాటులో ఉండేలా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశారు. స్వర్ణాంధ్ర కార్యాలయాల పేరుతో నియోజక వర్గ కేంద్రంలో ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి అక్కడి నుంచే అన్ని ప్రభుత్వ పథకాలను మానిటర్ చేయడంతో పాటు ఎమ్మెల్యే సైతం ఆదే కార్యాలయంలో అధికారికంగా అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబు వీటిని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యాలయాల్లో మౌళిక వసతులకు రూ.10లక్షల చొప్పున నిధులు కూడా విడుదలయ్యాయి. ఇక ఎమ్మెల్యేలు అక్కడే ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు.**

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్ :**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనా సంస్కరణలు చేపట్టారు. రెండవ ఏడాది పాలనను మరింత పరుగులు పెట్టించాలన్న లక్ష్యంతో అడుగులేస్తున్నారు. ఇప్పటికే స్వర్ణాంధ్ర-2047 విజన్ రూపొందించుకున్నారు. క్షేత్రస్థాయిలో విజన్ అమలు తీరుపై మానిటర్ చేసేందుకు జిల్లా యూనిట్‌గా యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేశారు. మండలాల వారీగా రోడ్‌మ్యాప్‌ను రూపొందించారు. నియోజక వర్గం కేంద్రంగా ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి నోడల్ అధికారి తరహాలో అధికారులను నియమించనున్నారు. దీన్ని ఎమ్మెల్యేలు సైతం అధికారిక కార్యాలయంగా వాడుకోవాలని సీఎం అదేశించారు. ఇది ఎంతో మేలు చేస్తుందని ఆయన భావిస్తున్నారు. ఇప్పటికే సీఎం పీ-4 విధానాన్ని రూపొందించి అమలుకు శ్రీకారం చుట్టారు. అయితే ఆశించిన ఫలితాలు కనిపించకపోవడంతో ..మిగతా 2పేజీలో

# ఎర్రగుంట్ల ఐసిఎల్ వద్ద కొనసాగుతున్న ఉద్రిక్తత



## గత ఆరు రోజులుగా నిరసన చేస్తున్న ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులు

## ఫ్యాక్టరీ లోనికి పంపాలని మెయింటెనెన్స్ మిగతా కార్మికులు వాగ్వివాదం

## ఇరు వర్గాల కార్మికుల మధ్య వాదోపవదాలతో హైటెన్షన్

## ఫ్యాక్టరీ లాకౌట్ చేస్తే మా పరిస్థితి ఏంటి అని ప్రశ్నిస్తున్న మిగతా కార్మికులు

**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:**

ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో ఉన్న ఐసిఎల్ (అల్ట్రాటెక్) కంపెనీ ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్తత రెండు రోజులుగా కొనసాగుతుంది . మంగళవారం ఉదయం ఐసీఎల్ లో పనిచేస్తున్న మెయింటెనెన్స్, ఇతర కార్మికులు విధులకు పోవడానికి గేటు వద్దకు వచ్చారు. వారిని అక్కడ నిరసన చేస్తున్న ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులు, కూటమి పార్టీ నాయకు లు అడ్డుకున్నారు. దీంతో ఇరువురి మధ్య మాటాల యుద్ధం చోటుచేసుకుని ఉద్రిక్తత వాతా వరణం నెలకొంది. వెంటనే అక్కడే ఉన్న పోలీసు బలగాలు రంగ ప్రవేశం చేసి సమస్యను సద్దుమణిగించారు. గత ఆరు రోజులుగా కొనసాగుతున్న ప్యాకింగ్ ప్లాంట్ కార్మకుల నిరసన చేపడుతున్నారు. ఎర్రగుంట్ల ఐసిఎల్ (అల్ట్రాటెక్) ఫ్యాక్టరీలో ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులు తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ గత ఆరు రోజులుగా ఫ్యాక్టరీ బయట శిబిరం ఏర్పాటు నిరసన చేపట్టారు. వీరికి మద్దతుగా కూటమి నాయకులు సంఘీభావం తెలిపారు. ఆరు రోజులుగా చేస్తున్న ఇంత వరకు ఐసిఎల్ ఫ్యాక్టరీ యాజమాన్యం స్పందించలేదని వారు మండిపడ్డారు. ఫ్యాక్టరీ యాజమాన్యం మొండి వైఖరి వ్యవహరిస్తుందని తమ డిమాండ్లను నెరవేర్చే వరకు నిరసన కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. కార్మికులు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాల్సిన బాధ్యత ఫ్యాక్టరీ యాజమాన్యం ఉందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

**ఫ్యాక్టరీ లాక్ అవుట్ చేస్తే మా పరిస్థితి ఏంటి...?**

ఐసిఎల్ కర్మాగారంలో పనిచేస్తున్న మెయింటెనెన్స్ ఇతర కాంట్రాక్ట్ కార్మికులు తమ విధులకు రావాలని యాజమాన్యం ఆదేశాలు ఇచ్చింది. ఆ మేరకు మంగళవారం ఉదయం మెయింటెనెన్స్ ఇతర కాంట్రాక్ట్ కార్మికులు విధులకు పోవడానికి గేటు ..మిగతా 2పేజీలో

## ఆర్జీయూకేటీ అడ్మిషన్లకు 50,541 దరఖాస్తులు

3 లో




ఆటల్లేవ్...

# ఆట్లాడుకోవడాల్లేవ్




◆ప్రైవేట్ పాఠశాలల్లో ఆటలకు దూరమవుతున్న విద్యార్థులు

◆పీఈటీలుండరు, ఆటస్థలాలు, క్రీడాసామాగ్రి కొరత

2లో

ప్రొద్దుటూరులో గోల్డ్ జ్యువెలరీ...

# మేకింగ్ క్లస్టర్

## రాష్ట్రానికే తలమానికంగా ఏర్పాటు

## గోల్డ్ మర్చంట్స్ కమిటీ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

పుత్తడిపురిగా పేరుగాంచిన ప్రొద్దుటూరు పట్టణంలో రాష్ట్రానికే తలమానికంగా గోల్డ్ జ్యువెలరీ మేకింగ్ క్లస్టర్ (జీజేఎంసీ) ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ..మిగతా 2పేజీలో



# ఎర్రగుంట్ల ఐసిఎలవద్ద కొనసాగుతున్న ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)



వద్దకు వచ్చారు. అక్కడ నిరసన చేస్తున్న ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులు కూటమి నేతలు వారిని అడ్డుకున్నారు. దీంతో వారు ఫ్యాక్టరీ యాజమాన్యం మమ్మల్ని లోనికి విధులకు రమ్మన్నదని మెయింటెనెన్స్ కార్మికులు తెలియజేశారు. మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎవరూ లోనికి వెళ్లకూడదని ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులు కూటమి నేతలు వారికి తెలియజేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యం లాకౌట్ చేస్తే మా పరిస్థితి ఏంటని మెయింటెనెన్స్ కార్మికులు వారితో వాదించారు. మా విధులకు మమ్మల్ని పంపించాలని వారు ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులతో కూటమి నేతులతో వాదనకు దిగారు. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి సమస్యను తీవ్రత కాకుండా సద్దుమణిగించారు. దీంతో ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులు కూటమినేతలు గేటు బయట యధావిదంగా నిరసన చేపట్టారు. అలాగే మెయింటెనెన్స్ కార్మికులు ఇతర కాంట్రాక్టు కార్మికులు ఫ్యాక్టరీ పక్కనే ఉన్న చెట్ల కింద కూర్చొని ఉండిపోయారు. సమస్య ఎప్పుడు తెగుతుందో తెలియని పరిస్థితులలో కార్మికులు ఉన్నారు.

### ఏపీలో జూన్ 12వ తేదీ నుంచి

## 'విద్యార్థి మిత్ర కిట్'లు పంపిణీ

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : ఏపీలో ప్రభుత్వ స్కూళ్లు పునఃప్రారంభమయ్యే రోజునే ఈ నెల 12వ తేదీ నుంచే స్టూడెంట్లకు 'విద్యార్థి మిత్ర కిట్'లు అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నెల 20లోపు పంపిణీ పూర్తికావాలని హెచ్‌ఎమ్ లకు సూచించింది. దీంతో అధికారులు ఇప్పటికే మండలాలకు వస్తువులను చేరవేశారు. యూనిఫామ్, బెల్ట్, నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, బ్యాగ్, బూట్లు, సాక్సులు, డిక్షనరీ కిట్లో ఉంటాయి. ఒక్కో కిట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,279 ఖర్చు చేస్తోంది.

## పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకోవాలి

### హౌసింగ్ ఏఈ మినీల్ కుమార్

**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మండలంలో అర్హులైన లబ్ధిదారులు పక్కా గృహాల కోసం దరఖాస్తు చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ ఏఈ మినీల్ కుమార్ అన్నారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2025-26వ సంవత్సరానికి గాను ఇప్పటివరకు 257 మంది పక్కా గృహాల కొరకు మండల వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్నారన్నారు. బలిసింగాయపల్లి నుంచి 23, బయనపల్లి 48,చెన్నూరు -1, 28, చెన్నూరు-2 నుంచి 40, చెన్నూరు-3 నుంచి 45, గుర్రంపాడు 15, రామనపల్లి 18,శివాలపల్లి 23,ఉప్పరపల్లి 20 నుంచి మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో 239 మంది లబ్ధిదారుల అనుబంధ పత్రాలను మంజూరు కోసం స్థానిక తహసిల్దార్ కార్యాలయంకు పంపించమన్నారు.ఎవరికైనా గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇంటి నిర్మాణానికి చేపట్టాలంటే సొంత స్థలం ఉండి రేషన్ కార్డు,ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రాలతో హౌసింగ్ శాఖ కార్యాలయం లేదా స్థానిక సచివాలయంలో సంప్రదించాలని చెప్పారు. దరఖాస్తు చేసుకునే వారికి ఎటువంటి ఇల్లు స్థలాలు ఉండకూడదని ఆయన తెలియజేశారు.ఒక్కో లబ్ధిదారునికి 2.5 లక్షలతో ప్రభుత్వం గృహాన్ని మంజూరు చేస్తుందన్నారు.ఈ గృహ నిర్మాణం పథకం నిర్విరామంగా కొనసాగుతూ ఉంటుందని ఎవరు ఎప్పుడైనా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు.



# ఎమ్మెల్యేలకు ఆఫీసులు !

(మొదటి పేజీ తరువాయి)

రెండోఏడాది పీ-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళాలని సీఎం నిర్ణయించారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫీడ్‌బ్యాక్ రావడం లేదని సీఎం అభిప్రాయపడుతున్నారు. తలసరి ఆదాయంలో విశాఖ ముందుంటే శ్రీకాకుళం వెనకబడిందని, తలసరి ఆదాయాన్ని ఏటా బెంచ్‌మార్క్ కింద సమీక్ష చేయాలని నిర్ణయించారు. అలా చేయాలంటే అన్ని ప్రాంతాలు సమాంతరంగా అభివృద్ధి సాధించేలా ప్రణాళికలు ఉండాలని సీఎం చంద్రబాబు చెబుతున్నారు. అందులో భాగంగానే ఆయా ప్రాంతాల పరిస్థితులను, ప్రాధాన్యతలను గుర్తెరిగి ప్రభుత్వం యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. కడప జిల్లాకు సంబంధించి ఇటీవలే రూ.10 కోట్లతో ఐటీ పార్కు నిర్మాణానికి శంఖుస్థాపన జరిగింది. పర్యాటకంగా కూడా గండికోటకు చారిత్రాత్మక గుర్తింపునిస్తూ రూ.73 కోట్లు కేటాయించి అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయి. ఇక విశాఖ-చెన్నై పారిశ్రామి కారిడార్ పరిధిలోని కడప కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్‌పై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌళిక వసతుల కల్పనకు వేగంగా అడుగులేస్తోంది. ఇప్పటికే నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (నిక్‌డిక్ట్)- రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. మొదటి దశలో రూ.1,264.44 కోట్లు ఖర్చు చేయనుంది. ఇందులో ఏపీఐఐసీ ద్వారా రూ.392 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించనుంది. దీనికి సంబంధించి డిజైన్లు, నిర్మాణం, టెస్టింగ్, మౌళిక వసతుల కోసం త్వరలో టెండర్లు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 2,596 ఎకరాల్లో ఏర్పాటు కానున్న కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ కోసం రూ.2,137 కోట్ల వ్యయం చేయడంతో పాటు రూ.8,860 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ గతంలోనే ప్రకటించారు. అదేవిధంగా కడపను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. లక్ష ఎకరాల్లో పండ్లతోటలు సాగు చేయాలన్న లక్ష్యంతో ప్రణాళికను సిద్ధం చేశారు. అందుకు అవసరమైన రాయితీలను రైతులకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరో వైపు సోలార్ విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం సాగుతోంది. వీటన్నింటినీ పర్యవేక్షించడంతో పాటు అధికారులకు, ప్రజాప్రతినిధులకు కూడా కొంత సమన్వయం లోపించింది. ఇక జిల్లాలో రోడ్లు, మంచినీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి మౌళిక వసతులతో పాటు గ్రామాలు, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి మండల స్థాయిలోనే రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇవన్ని ఆశించిన మేరకు ముందుకు సాగాలంటే ప్రత్యేక అధికారులను నియమించి వారి ద్వారా మానిటరింగ్ చేయించాలని సీఎం నిర్ణయించారు. అందులో భాగంగానే స్వర్ణాంధ్ర-2047 పేరుతో నియోజక వర్గానికి ఒక ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అధికారులను నియమించనున్నారు.

**ఎమ్మెల్యేలకు అధికారిక కార్యాలయాలు..**

జిల్లా అధికారుల సమాచారం మేరకు నియోజక వర్గస్థాయిలో కార్యాలయాలను సీఎం సోమవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఇవే ఎమ్మెల్యే అధికారిక కార్యాలయాలుగా కొనసాగుతాయి. కడప నియోజక వర్గానికి సంబంధించి కడప నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఏర్పాటు చేస్తున్నారు. కమలాపురంకు సంబంధించి కమలాపురం తాహసిల్దార్ కార్యాలయంలో, ప్రొద్దుటూరుకు సంబంధించి ప్రొద్దుటూరు ఎంపీడీవో కార్యాలయం, జమ్మలమడుగుకు కూడా అక్కడి ఎంపీడీవో కార్యాలయం, మైదుకూరుకు సంబంధించి మైదుకూరు ఎంపీడీవో కార్యాలయంలో ఈ స్వర్ణాంధ్ర-2047 కార్యాలయాలు ఏర్పాటయ్యాయి. ఇక పులివెందులకు సంబంధించి మినీ సచివాలయంలో, బద్వేలుకు సంబంధించి ఎంపీడీవో కార్యాలయంలో ఈ కార్యాలయాలు ఏర్పాటవుతాయి. వీటిలో మౌలిక వసతుల కల్పనకు రూ.10లక్షల చొప్పున ప్రభుత్వం విడుదల చేసింది. అధికారులతో పాటు ఎమ్మెల్యేలు సైతం ఇక్కడే ప్రజలకు అందుబాటులో ఉండాలని సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఆదేశించారు. కూటమి ప్రభుత్వం రెండవ ఏడాదిలోకి అడుగు పెడుతున్న తరుణంలో పాలనను పరుగులు పెట్టించాలని ఆయన భావిస్తున్నారు.

# ప్రొద్దుటూరులో గోల్డ్ జ్యువెలరీ మేకింగ్ క్లస్టర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రొద్దుటూరులో గోల్డ్ జ్యువెలరీ మేకింగ్ క్లస్టర్ ఏర్పాటుపై.. ప్రొద్దుటూరు గోల్డ్ మర్చంట్స్ అసోసియోషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథం లోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా పుత్తడిపురిగా పేరు గాంచిన ప్రొద్దుటూరు పట్టణంలో రాష్టానికే తల మానికంగా గోల్డ్ జ్యువెలరీ మేకింగ్ క్లస్టర్ (జీజేఎంసి) ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. బంగారు వ్యాపారంలో రెండవ బాంబేగా ప్రసిద్ధిగాంచిన ప్రొద్దుటూరు పట్టణంలో.. జీజేఎంసి ఏర్పాటు అయితే.. బంగారు నగలు తయారీ రంగంలో వైఎస్ఆర్ కడప జిల్లాకు దేశ వ్యాప్త గుర్తింపు వస్తుందన్నారు. పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో నైపుణ్యం కలిగిన తయారీదారులను, పెట్టుబడి దారులను ప్రోత్సహిస్తోందన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనతో ఎక్కువ మందికి ఉపాధి అవకాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపడుతోందన్నారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని కూడా అందిస్తోందన్నారు. ఈ సమావేశంలో ఏపీఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తి, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఎల్డిఎం జనార్దనం, డిటిసి డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ రంగరాజు, పశుసంవర్ధక శాఖ జెడి డా. శారదమ్మ, ప్రొద్దుటూరు గోల్డ్ మర్చంట్స్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆటల్లేవ్.. ఆట్లాడుకోవడాల్లేవ్.

ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: ప్రైవేటు పాఠశాలల్లో అత్యధిక పాఠశాలలకు క్రీడామైదానాల్లేవ్. కొన్నిపాఠశాలలకు క్రీడామైదానాలు ఉన్నప్పటికీ ఆడుకోవడాల్లేవనే చెప్పాలి. మరికొన్ని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకయితే ప్రార్థన చేయడానికి కూడా స్థలం ఉండదు. ఇది గమనిస్తే వారు క్రీడలకు ఎలాంటి ప్రాధాన్యతనిస్తున్నారో అర్థమవుతుంది. సంవత్సరానికి రెండుసార్లు స్వాతంత్ర, గణతంత్రదినోత్సవాల సందర్భంగా చిన్నచిన్న గేమ్స్ లేదా మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, బుక్ బ్యాలెన్స్ లాంటి ఇండోర్ గేమ్స్ మాత్రమే నిర్వహిస్తుంటారు. ఇవి మినహాయిస్తే ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుడ్ బాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, హాకీ, క్రికెట్ లాంటి ఇతర ఆటలు ఎలా ఉంటాయో వాటి నిబంధనలు ఏమిటోకూడా ఒక్కవిద్యార్థికి తెలియదనడంలో సందేహంలేదు. ప్రతి పాఠశాలలో ప్రాథమిక విద్యతోపాటు మానసిక ఉల్లాసం శరీరదారుఢ్యం పెంచేందుకు క్రీడలను ఆడించాలి. ప్రతిపాఠశాలకు ప్రభుత్వం గుర్తింపునిచ్చేముందు ఆపాఠశాలకు క్రీడామైదానం ఉందా పీఈటీలు ఉన్నారా క్రీడాసామాగ్రి ఉందా లేదా అని పరిశీలించాలి. కానీ ఇవన్నీ పట్టించుకోకుండా విద్యాశాఖాధికారులు ప్రైవేట్ పాఠశాలలకు గుర్తింపు ఇచ్చే సమయంలో పరిశీలన చేయాల్సింది. ఇలా అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరివల్ల విద్యార్థులకు క్రీడలు కరువయ్యాయనే చెప్పవచ్చు. పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ఉన్న పాఠశాలలు మినహాయిస్తే మిగతా పాఠశాలలో పిఈటీలు క్రీడామైదానాలు ఉన్నా ఆడుకోవడాలులేవు క్రీడాసామాగ్రి లేదు ఆటలులేవు అన్నట్లుగా సాగుతోంది. విద్యార్థులకు ప్రత్యేకంగా క్రీడాసామాగ్రి కొనుగోలు చేయడానికి ప్రత్యేకమైన ఫీజు వసూలుచేస్తున్నా క్రీడాసామాగ్రి కొనడానికి నిధులు కేటాయించకపోవడం సరికాదని క్రీడాకారులు అంటున్నారు.

**పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యత ఇలా...**

75 మందికిపైగా విద్యార్థులు ఉంటే ఒక పిఈటీ, 300 మందికిపైగా విద్యార్థులు ఉంటే ఇద్దరు,500 మందికి పైగా విద్యార్థులు ఉంటే ఒకఫిజికల్ డైరెక్టర్ తోపాటు ముగ్గురు పీఈటీలు వుండాలి. ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు ఉన్న పాఠశాలలకు రన్నింగ్ ట్రాక్ తో పాటు కబడ్డీ, ఖోఖో లాంటి క్రీడలకు సంబంధించిన క్రీడామైదానాలు ఖచ్చితంగా ఉండాలి. హైస్కూల్ కు 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్ తో పాటు అన్ని క్రీడలకు సంబంధించిన క్రీడాసామాగ్రి క్రీడామైదానాలు తప్పనిసరిగా ఉండాలి. ఇలా పాల్గొన్న విద్యార్థులు వివరాలను విద్యాశాఖాధికారులు రిజిష్టర్లలో ఖచ్చితంగా పొందుపరచాలని నిబంధనలు ఉన్నాయి. ఇవన్నీ పట్టించుకోని అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు వంతపాడుతూ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పెద్దఎత్తున క్రీడాకారులు, విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శించడం గమనార్హం. పాఠశాలలు ప్రారంభం అయ్యేనాటికి సంబంధిత అధికారులు ప్రైవేట్ పాఠశాలల్లో శారీరక ధారుడ్యం, మానసిక ఉల్లాసానికి అనుగుణంగా క్రీడా మైదానాలు ఏర్పాటు చేయని పాఠశాలలను గుర్తించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## రాజధాని ప్రాంత మహిళలను అవమానపరచిన వారిపై చర్యలు తీసుకోవాలి



**కడప, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాత్రికేయులు కృష్ణంరాజును, చర్చకు నేతృత్వం వహించిన సాక్షి టీవీ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసులపై, సాక్షి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మలిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల పక్షం వహించాల్సిన ఛానల్ మహిళలపై అగౌర వంగా, అవమానకరంగా అవాస్తవ విషయాలను ప్రసారం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షి టీవీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సాక్షి టీవీ ఛానల్ అధినేత భారతి రెడ్డి గారు మౌనం వహించడం బాధాకరమన్నారు. ఆమె వెంటనే రాజధాని మహిళలకు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## పలు పాఠశాలలను తనిఖీ చేసిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు

### కనీస సౌకర్యాలు కరువయ్యాయని సభ్యుల ఆవేదన




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** బి కోడూరు మండలం సగిలేరు వద్ద ఉన్న బాలుర పాఠశాల, రంగసముద్రం పంచాయతీ గిరినగర్‌లో ఉన్న యుపి స్కూల్, పోరుమామిళ్ల పట్టణంలోని ముస్లిం కోట వీధిలో ఉన్న జడ్పీ స్కూల్, పట్ట ణంలోని పోస్ట్ ఆఫీస్ దగ్గర ఉన్న అంగన్వాడి స్కూల్ లను ఆల్ ఇండియా హ్యూ మన్ రైట్స్ సభ్యులు చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణిరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీని వాసులు మంగళవారం తనిఖీ చేయడం జరిగింది. సగిలేరు వద్ద ఉన్న బాలుర పాఠశాలకు ప్రహరీ గోడ లేక లేకపోవడంతో కంపచెట్లతో విపరీతంగా పెరిగా యని, ఏ సమయంలో అడవి పందులు, పాములు వస్తాయోనని విద్యార్థులు భయాందోళనలతో ఉంటున్నారని, నీటి వసతి లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. రంగసముద్రం పంచాయతీ గిరి నగర్ లో ఉన్న యూపీ స్కూల్ బిల్డింగ్ నిర్మాణంలో ఉన్నదని, అక్కడ నీటి సౌకర్యము, ప్రహరీ గోడ లేద ని అలాగే పిల్లలు ఆడుకోవడానికి ఆట స్థలము లేదన్నారు. పోరుమామిళ్ల పట్టణం లోని ముస్లిం కోట వీధిలో ఉన్న జడ్పీ స్కూల్ నందు ప్రహరీ గోడ, నీటి సౌకర్యం మరియు విద్యార్థులు భోజనం చేయడానికి సౌకర్యం లేదని, చెట్ల కింద రేకులు వేసుకొని వంట చేసుకోవడం జరుగుతుందని వారు వాపోయారు. పాఠశాలలో ఇంకుడు గుంత ఉందని వర్షాకాలంలో ఈ ఇంకుడు గుంతతో విద్యార్థులకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందన్నారు. అలాగే పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న అంగన్వాడి పాఠశాల నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయిందని, ప్రహరీ గోడ లేకపోవడంతో చుట్టుపక్కల వారు బిల్డింగ్ ను అపరిశుభ్రంగా చేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పైన పేర్కొన్న సమస్య లపై స్పందించి త్వరితగతిన పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.

## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పిర్యాదు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** సాక్షి ఛానల్‌లో ప్రసారమైన డిబేట్ విషయంలో సాక్షి దినపత్రికలో వివరణలు ఇచ్చి నా డిబేట్ యాంకర్‌గా ఉన్న జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివా సరావును అక్రమంగా అరెస్టు చేయడమే కాక రాష్ట్రవ్యా ప్తంగా సాక్షి కార్యాలయాలపై దాడులు నిర్వహించడం జరి గిందని. అదేవిధంగా సోమ వారం కడప సాక్షి కార్యాలయం పై దాడి చేశారని. దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్లో మంగళవారం సాక్షి దినపత్రిక, టీవీ విలేకరులు వినతి పత్రాన్ని అందజేశారు.

## వైసిపికి గుడ్ బై చెప్పిన రాజా నాయుడు

### రేకలకుంట పంచాయతీలో వైసిపికి నష్టం

### ఎమ్మెల్యే పుట్టాను కలిసిన రాజా నాయుడు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారి మఠం మండలం లోని రేకలకుంట పంచాయతీ రేకలకుంట గ్రామానికి చెందిన వై యస్ ఆర్ సి పి పార్టీ మండల నాయకులు, బ్రహ్మంగారి మఠం మండల ఉపాధ్యక్షురాలు భర్త కూనపులి రాజానాయుడు వైయస్ఆర్ పార్టీ నుండి టిడిపి పార్టీలోకి చేరా రు. మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్‌ను హైదరాబాద్ లోని తమ స్వగృహంలో కలిసి పుష్ప గుచ్ఛం అందించి పార్టీలో చేరుతున్నట్లు ఆయనకు తెలిపారు. ఈ సందర్భముగా రాజా నాయుడు ను ఎమ్మెల్యే పుట్టా సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భముగా కూనపులి రాజా నాయుడు మా ట్లాడుతూ రేకాలకుంట పంచాయతీలోని తమ బందువులు,కులస్తులు, మిత్రు లు కోరిక మేరకు వై సి పి పార్టీ నుండి టిడిపి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రామచంద్ర నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, భూతప్ప నాయుడు , చీకటివారిపల్లె గంగి నాయుడు, పెరుగు నాగయ్య యాదవ్, భాగాదిపల్లె ఓబయ్య నాయుడు, రేకలకుంట గంగి నాయు డు, బ్రహ్మ నాయుడు మొదలగు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ కార్మికుల యూనియన్ మహాసభలను విజయవంతం చేయాలి

### జిల్లా అధ్యక్షులు నాగరాజా



**బద్వేలు, మేజర్‌న్యూస్:** యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరగబోయే 11వరాష్ట్రమహాసభలను ఈనెల 14, 15 తేదీలలో గుంటూరులో నిర్వహించనున్నట్లు యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగరాజా, గిద్దలూరు వెంకట సుబ్బయ్య, చెన్నక్రిష్ణ తెలిపారు. మంగళవారం బద్వేలు సబ్ డివిజన్ కార్యాలయ ఆవరణలో మహాసభ వాల్ పోస్టర్లను వారు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2007లో అనేక పోరాటాలు చేసి 7200 మంది కాంట్రాక్ట్ కార్మి కులను చేయడంలో సిఐటియు కీలకపాత్ర పోషించిందన్నారు .గుంటూరులో నిర్వహించనున్న ఈ మహాసభలో విద్యుత్ ప్రైవేటీకరణ, పెరుగుతున్న ఉద్యోగుల సమస్యలు, పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలు, కారుణ్య నియామకాలు, ఈపీఎఫ్ టు జిపిఎఫ్, మెడికల్ పాలసీ, ఎనర్జీ అసిస్టెంట్ ల సమస్యలు, కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజేషన్ వంటి తదితర సమస్యలపై చర్చించి తీర్మానం చేయడం జరుగుతుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు,గిద్దలూరు వెంకట సుబ్బయ్య,రామచంద్రుడు, నాగరాజు, చెన్న క్రిష్ణ, దినేష్ రెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జియూకేటీ అడ్మిషన్లకు 50,541 దరఖాస్తులు

### రిజిస్ట్రార్, అడ్మిషన్ కన్వీనర్ ఆచార్య అమరేంద్ర సంద్రా

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఆర్జియూకేటీ పరిధిలోని అన్ని ట్రిపుల్ ఐటీల ప్రవేశాలకు సంబంధించి దాదాపు 50,541 దరఖాస్తులు అందినట్లు ఆర్జియూ కేటీ రిజిస్ట్రార్, అడ్మిషన్ కన్వీనర్ ఆచార్య అమరేంద్ర సంద్రా వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దరఖాస్తుల గడువును మే 2 నుంచి 10 పొడ గించారని, దీంతో అదనంగా 1340 దరఖాస్తులు అందాయన్నారు. అధిక సం ఖ్యలో దరఖాస్తులు రావడం పట్ల ఆర్జియూకేటీ పై విధ్యార్థులు, తల్లిదండ్రుల విశ్వాసాన్ని స్పష్టంగా వ్యక్తం అవుతోందన్నారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మీడియా స్వేచ్ఛను కాపాడాలి

### జర్నలిస్ట్ కొమ్మినేని అక్రమ అరెస్టు హేయమైన చర్య

### పోలీసే స్టేషన్‌లో వినతి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** సాక్షి టీవీ కో.ఆర్డినేటర్, సీని యర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ అక్రమ అరెస్టు, సాక్షి కార్యాలయాలపై దాడులు, పత్రికా విలేకరులు, మీడియా మిత్రులపై జరుగుతున్న ఆక్రమ అరెస్టులను ఆపాలంటూ పులివెందుల జర్నలిస్ట్ ఆసోసియేషన్ ర్యాలీ చేప ట్టింది. మంగళవారం పట్టణంలోని స్థానిక పాత బస్టాండు నుంచి మెయి న్ బజార్, పూలంగళ్ల సర్కిల్, కచేరి రోడ్డు మీదుగా అర్బన్ పోలీస్ స్టేషనుకు మీడియా మిత్రులు ర్యాలీగా చేరుకుని ఏఎస్ఐ సిద్ధార్థ. హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జునరెడ్డిలకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సం దర్భంగా మీడియా మిత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో పాత్రికేయుల అక్రమ అరెస్టులపై, దాడులు, దౌర్జన్యాలు జరగకుండా చూడాలని, పత్రి కా స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని వారు కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సాక్షి కార్యాలయాలపై దాడులు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మీడియా మిత్రులు కార్తీక్, రాజు, దామోదర్రెడ్డి, విష్ణువర్ధన్రెడ్డి. ప్రవీ ణ్, కృష్ణకుమార్, చంద్రమోహన్రెడ్డి. రమణారెడ్డి, జయరామిరెడ్డి, విమన్, సుబ్బారెడ్డి, ప్రకాష్, రాము, రామ్మోహన్, శంకర్, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

### మానవత ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చైర్మన్ బి.చక్రపా ణిరెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాల కాలంలో మానవత ద్వారా వివిధ సేవలు అందిస్తున్నామని, ఈనెల 15, ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వర కు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీ వెంకటే శ్వర అరవింద్ కంటి ఆసుపత్రి, తిరుపతి వారి సౌజన్యంతో ప్రజలకు ఈ వైద్య సేవలు అందించనున్నట్లు చెప్పారు. అలాగే స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని, వేంపల్లె మం డల ప్రజలు, చూట్టు ఉన్న మండలాల ప్రజలు అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్య శిబిరానికి వచ్చే ముందు తమ ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లు నమోదు చేసుకుని ఉచిత కంటి వైద్య సేవ లు పొందవచ్చున్నారు. మరిన్ని వివరాలకు వేంపల్లె మానవతని సంప్ర దించాలని కోరారు.

## పాలనా వైఫల్యాలపై డైవర్షన్ పాలిటిక్స్

### కొమ్మినేని అరెస్టు దారుణం, హేయమైన చర్య.

### ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఏడాది కాలంగా కూటమి పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిం దని, నిత్యం ఏదో ఒక చోట ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు డైవర్షన్ పాలిటి క్స్‌కు పాల్పడుతు న్నారన్నారు. దీనికి పరాకాష్టే సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అని ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లాలో తన్మయి అనే ఇంటర్ విద్యార్థిని కని పించడం లేదని తల్లిదండ్రులు ఆరు రోజుల కిందట పోలీసులకు ఫిర్యా దు చేశారన్నారు. ఈ ప్రభుత్వంలో నిజాయితీ లేదు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే లేదు. ఇటీవలే సాక్షి టీవీ డిబేట్‌లో ఒక జర్నలిస్ట్ చేసిన వ్యాఖ్యలను సాక్షిటీవీ యాజమాన్యంతో పాటు వైయస్ఆర్సీపీ అం దరూ ఖండించారు. దీనిని ఎవరూ సమర్థించడం లేదని చాలా స్పష్టంగా ప్రకటించాయి. అయినా కూడా టీడీపీ దీనిలో రాజకీయాన్ని వెతుక్కుని సాక్షియాజమాన్యాన్ని, వైయస్ఆర్సీపీని, మాజి సీఎం వైయస్ జగన్, ఆయన సతీమణి వైయస్ భారతమ్మను కూడా వివాదంలోకి లాగుతు న్నారు. ప్రజల గొంతుకగా నిలుస్తున్న సాక్షి మీడియాపై దాడులు చేస్తు న్నారన్నారు.

# ఖాజీపేట సీఐకి వినతి పత్రాన్ని అందజేసిన విలేకరులు



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా సాక్షి పత్రిక కార్యాలయాలు. పాత్రికేయులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ..సాక్షి టీవీ ఛానల్‌లో ప్రసారమైన డిబేట్ విషయంలో సాక్షి దినపత్రికలో వివరణలు ఇచ్చిన కూడా జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. ఈ నేపథ్యంలో కాజీపేట మండలంలోని విలేకరుల బృందం జిల్లాలో సాక్షి పత్రిక కార్యాలయం పై దాడులను ఖండిస్తూ జర్నలిస్ట్ వృత్తి నిర్వహణలో ఉన్న వారిపై దాడులు చేస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించి చర్యలను తీసుకోవాలని కాజీపేట సీఐ మోహన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

## వృద్ధాశ్రమానికి నిత్యావసర వస్తువులు పంపిణీ




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమమునకు ఆర్ కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి సహకారంతో మీకోసం సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇరవై వేల రూపాయల విలువచేసే నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ప్రముఖ రచయిత జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా భావించి ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారు కొంతమంది వ్యక్తులతో సమూహంగా ఏర్పడి జీవనోపాధి కోసం కువైట్ తదితర విదేశాలకు వెళ్లి జీవనం సాగిస్తూ, వచ్చిన ఆదాయంలో కొంత భాగం రాష్ట్రంలోని 11 ఆశ్రమాలకు, అందులో కడప జిల్లాలో 5 ఆశ్రమాలకు సహాయం చేస్తున్నారని, వాళ్ళు కష్ట పడిన డబ్బును ఇలా సేవా కార్యక్రమాలకు పుణ్య కార్యక్రమాలకు వెచ్చిస్తూ ఎంతో మంది నిరాశ్రయులను అభాగ్యులను ఆదుకుంటూ ఎన్నో అనాథాశ్రమాలకు మరియు విద్యార్థులకు సంబంధించిన ఇలాంటి ఆశ నిలయాలకు నిత్యవసర సరుకులు ఇస్తూ సమాజంలో వారి వంతు పాత్ర పోషిస్తూ ఇలాంటి కార్యక్రమాలకు నాంది పలకడం శుభ పరిణామం అని ఇలాంటి వ్యక్తులను సంస్థలను ఆదరించడం గౌరవించడం ప్రోత్సహించడం ఎంతైనా అవసరమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రవచనకర్త శివ యోగేంద్ర, మీకోసం సేవా సంస్థ అధ్యక్షుడు విష్ణు వర్ధన్, మదర్ థెరిస్సా వృద్ధాశ్రమం నిర్వాహకులు కంచన రాజేష్,ఆశ్రమ నిర్వాహకులు సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యా విద్యార్థులకు ఏపీ ఈఏపీసెట్ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఇటీవల విడుదల చేసిన ఈఏపీసెట్ ఫలితాలలో స్థానిక సూపర్ బజార్ రోడ్డు లోని శ్రీ విద్యా జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ రమణారావు తెలిపారు. ఈ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు అగ్రికల్చరల్ అండ్ ఫార్మసీ విభాగంలో సానియా 5405 ర్యాంకు, నౌస్మిన్ భాను 6533, రహముతిన్నీసా బేగం 7572, మూయిజ్ 13987, సాయి చరణ్ తేజ 15713, సబ్రిన్ 15168 ర్యాంకులు సాధించారని వివరించారు. ఇంజనీరింగ్ విభాగంలో లిఖిత 7723, నవ్య శ్రీ 11202, ఉషశ్రీ 13542 ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు శ్రీకాంత్ కుమార్ రెడ్డి, రామమోహన్, దస్తగిరి అభినందించారు.

# పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డ క్షేమము

### బద్వేల్ ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.మల్లేష్



బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ మండలం తొట్టిగారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభయన్ డాక్టర్ జె.వినయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బద్వేల్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం తోనే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని ఆయన తెలిపారు. , మండలంలోని ప్రతి గర్భిణీ స్త్రీలను కష్టసరమైన కాన్పులకు సంబంధించినటువంటి గర్భిణీ స్త్రీలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రతినెల తొమ్మిదో తారీఖున జరిగే ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమంలో తీసుకొని వచ్చి సురక్షితమైనటువంటి కాన్పులు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొనడమైనది,అదేవిధంగా డాక్టర్ జె.వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రక్త పరీక్షలు వైద్య పరీక్షలు ఉచిత వైద్యము ఉచిత మందులు ఉచిత రవాణా చేయబడును,కావున ఈ కార్యక్రమం ప్రతినెల 9,10 వ తారీఖున జరుగును కావున మండలంలోని గర్భిణీ స్త్రీలు అందరినీ తీసుకొని వచ్చి ఒక్కసారైనా గవర్నమెంట్ ఆసుపత్రుల్లో స్త్రీ నిపుణుల ద్వారా పరీక్షించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొనడమైనది, హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషక ఆహారము యొక్క ప్రాముఖ్యతను గురించి మరియు ఆరోగ్య సేవలు ప్రభుత్వము ప్రవేశపెట్టిన అటువంటి సంక్షేమ కార్యక్రమాలైన ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన ప్రోగ్రాం జననీ సురక్ష ప్రోగ్రామ్,గర్భిణీ స్త్రీలు మరియు చిన్నపిల్లల వ్యాధి నిరోక టీకాలపై , ఐరన్ మాత్రల యొక్క ప్రాముఖ్యతను గురించి ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించడం అయినది. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టి గారి పల్లి పరిధిలోని కొంగలవీడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సిబ్బంది లైన శుభలేఖ,లక్ష్మీదేవి మరియు సిబ్బంది గర్భిణీ స్త్రీలు అందరికీ పౌష కాహారము అందజేయడమైనది .ఈ కార్యక్రమంలో డాక్టర్ జె వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారి పల్లె హెల్త్ వేధికేటర్ బి వెంగయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి హెల్త్ సూపర్వైజర్ కే వెంకటమ్మ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఏఎన్ఎమ్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## విఆర్ఏల అధ్యక్షునిగా ప్రసన్నకుమార్ ఏకగ్రీవం



**చాపాడు, మేజర్‌న్యూస్ :** చాపాడు మండల విఆర్ఏ ల అధ్యక్షుని ఎన్నిక మంగళవారం స్థానిక మండల కార్యాలయం ఆవరణంలో జరిగింది. ఈ ఎన్నికలో పల్లవోలు గ్రామ రెవెన్యూ సహాయకులు ప్రసన్నకుమార్‌ను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా సోమాపురం గ్రామ రెవెన్యూ నాయకులు వి సుబ్బరాయుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, కోశాధికారిగా టి. వెంకటసుబ్బయ్య, ఉప కోశాధికారిగా రాజమ్మలను ఎన్నుకున్నట్లు గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులు తెలిపారు.

# బద్వేలు ఖాజీ రెండవగా మౌల్వి మహమ్మద్ రఫి

### తెలుగుయువత కడప పార్లమెంట్ ఉపాధ్యక్షులు జహంగీర్ బాష



**బద్వేలు, మేజర్‌న్యూస్ :** బద్వేలు ఖాజీ రెండవగా మౌల్వి మహమ్మద్ రఫిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతోమంగళవారం ఆయన పలువురు ముస్లిం పెద్దల సమక్షంలోబాధ్యతలుచేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మర్యాదపూర్వకంగా బద్వేల్ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతు బద్వేలు పట్టణంలో ముస్లిం జనాభా అధికంగా వున్న దృష్ట్యా వారి సౌకర్యార్థం కొరకుఅదనంగా మరొక ఖాజీ నియమిస్తే బాగుంటుందని ముస్లిం మత పెద్దలు తెలపడంతో,ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యను పరిష్కరించడమైందన్నారు. ప్రస్తుతం ఉన్నతెలుగుదేశం ప్రభుత్వం ముస్లింల పక్షపాతని ముస్లిముల అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి వుందన్నారు.వారి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు వెంగళరెడ్డి, షేక్ మహబూబ్ బాష, తెలుగుయువత కడప పార్లమెంట్ ఉపాధ్యక్షులు జహంగీర్ భాష, టిడిపి మైనారిటీ పట్టణాధ్యక్షులు ఎస్.ఎం. బాష, జమాల్ వలి (అమీర్ సాహెబ్), రసూల్,ఆవాజ్ నాయకులు ఎస్.ఏ. సత్తార్, ఖాదర్ వలి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# కూల్ డ్రింక్ షాపులో చోరీ

### 15వేల రూపాయల నగదు..
### 40 వేల రూపాయల సామగ్రిని దోచుకెళ్లిన దుండగులు



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్ అవుట్ గెట్ లోని కూల్ డ్రింక్ షాప్ లో సోమవారం రాత్రి చోరీ జరిగినట్లు షాప్ యజమాని తెలిపారు. షాప్ యజమాని మాట్లాడుతూ ప్రతి దినంలాగానే షాపు ముగించుకొని వ్యాపార నిమిత్తంవచ్చిన నగదు15 వేల రూపాయలను షాప్ లో నుంచి వెళ్లానని తెలిపారు. మరుసటి రోజు యధావిధిగా షాపు తెరిచి చూస్తే పైరేకులు తొలగించి షాపులోకి ప్రవేశించి 15 వేల రూపాయలు నగదు షాప్ లో ఉన్న 40 వేల రూపాయల సరుకులను దోచుకు వెళ్ళినట్టు బాధితుడు తెలిపారు. చోరీ జరిగిన విషయం వెంటనే బద్వేల్ అర్బన్ పోలీసులకు తెలపగా వారు వచ్చి చోరీ జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. చోరీ ఎలా జరిగిందని పరిశీలించగా దుండగలుషాపు పైభాగాన రేకులు తొలగించి దుండగులు చోరీ చేసినట్లు పోలీసుల నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం.నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండి రాత్రి సమయంలో పోలీస్ పెట్రోలింగ్ ఉన్నా కూడా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో చోరీ జరగడం లోకల్ దొంగల పనే అని అంటున్న స్థానికులు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## ఘనంగా సినీ నటుడు బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో హేమ సినిమా థియేటర్లో పద్మభూషణ్ జాతీయ నేషనల్ ఎన్టీఆర్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను అభిమానులు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. హేమ సినిమా థియేటర్లో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల టౌన్ టిడిపి అధ్యక్షుడు సంజీవరెడ్డి, రమేష్ నాయుడు, నాగభూషణం రెడ్డి, సురేష్, బాల కృష్ణ అభిమానులు కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

## పౌర్ణమి పూజలకు ఆహ్వానము



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల మండలం ఈ. కొత్త పల్లి గ్రామ పంచాయతీ మోట్నూతలపల్లి గ్రామెంలో వెలసిన స్వయంభు శ్రీ కోనగవేశ్వర స్వామి దివ్యక్షేత్రం నందు దాతలు భక్తుల సహకారం తో సంవత్సరం పాటు పౌర్ణమి పూజలు చేయు సంకల్పములో భాగంగా 2022 మే నెల నుంచి పౌర్ణమి పూజలు ప్రారంభించి 2025 మే నెల వరకు అనగా 37 నెలల పాటు పౌర్ణమి పూజలు దిగ్విజయముగా పూర్తిచేసుకొని 11-06-2025 బుదవారం శివభక్తుల ప్రోస్తాహంతో 38వ నెల పౌర్ణమి పూజలు సాయంత్రం 5గం "నుంచి గణపతి పూజ, ఏకవార పంచామృత రుద్రాభిషేకము పూజ కార్యక్రమములు జరుగును. కావున ప్రతిఒక్కరు ఈ పూజ కార్యక్రమములో పాల్గొని స్వామివారి ఆశీస్సులతో మీ ఇంటిల్లిపాది అందరూ సుఖ సంతోషాల తో ఆనందంగా వుండాలని ఆలయ నిర్వాహకులు పిలుపు నిచ్చారు. ఈ పూజా కార్యక్రమాలలో రాత్రి 7గంటల నుంచి అన్నదానం కలదు.

**అన్నదానం దాతలు**

పులివెందుల వాస్తవ్యులు బడా లవకుమార్ రెడ్డి, ప్రత్యూష కుమార్తె పరమేశ్వరరెడ్డి , శ్యామల మనవరాలు చిరంజీవి జాన్వీ పుట్టిన రోజు సందర్భగా అందరూ ఆహ్వానితులే అని తెలిపారు. పౌర్ణమి రోజు అన్నదానంకు రూ. 7,500లు విరాళము నొసగు దాతలు 8309041460 (ఫోన్ పే 9440425422)కు సంప్రదించగలరు.

## రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలపై కదం తొక్కిన మహిళలు

### సంధ్యా సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ





కడప రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించి, జగన్ పత్రిక, చానల్ ప్రసారాలను ప్రభుత్వం నిలుపుదల చేయాలని మహిళలు పెద్ద ఎత్తున మంగళవారం సంధ్య సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, కదంతొక్కారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి బాలిశెట్టి హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి అమరావతి వేశ్యల రాజధానిగా మాట్లాడడం దుర్మా ర్గ మన్నారు. ఐదేళ్లు అధికారంలో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసి, ప్రజాసంక్షేమాన్ని విస్మరించి, అధికారులను జైల్లోకి పంపిన ఘనత వైసీపీది అని మండిపడ్డారు.

## కూటమి పాలనలో మహిళలపై యథేచ్ఛగా అఘాయిత్యాలు

### అంబేద్కర్ విగ్రహం ఎదుట వైసీపీ మహిళా నేతల నిరసన



కడవ - మేజర్ న్యూస్ కూటమి పాలనలో మహిళలు, చిన్నారులపై యథేచ్ఛగా అఘాయిత్యాలు జరుగుతున్నాయని వైసీపీ మహిళా నేతలు మండిపడ్డారు. దీనిపై మంగళవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు, మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయి త్యాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు టిపి.సుబ్బమ్మ, మహిళా నాయకురాలు కృష్ణవేణి మాట్లాడుతూ.. ఎన్నికలలో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని తుంగలోకి తొక్కిన కూటమి ప్రభుత్వం మహిళలు, చిన్నపిల్లలపై హత్యలు, అఘాయిత్యాలు జరుగుతున్నా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని దుయ్యబట్టారు. పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు తరలించి సునకానందాన్ని పొందుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం బదులు రెడ్బుకు రాజ్యాంగం నడుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ ఒక సంవత్సరం పాలనలో మహిళలపై నిరంతరాయంగా అఘాయిత్యాలు జరుగుతున్న మహిళ హెరీం మంత్రి స్పందించిన దాఖలాలు లేవన్నారు. తక్షణం మహిళలకు రక్షణ కల్పించాలని, అఘాయిత్యాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రత్న కుమారి, ఉమామహేశ్వరి, సునీత రెడ్డి, పత్తి రాజేశ్వరి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని కామనూరు, చెన్నమరాజుపల్లె, గోపాలపురం, ఉప్పర పల్లె, కొత్తపల్లె, తాళ్లమాపురం, లింగంపల్లి, నంగనూరుపల్లె పంచాయతీలలో సేంద్రియ వ్యవసాయ ఆవశ్యకత శాస్త్రీయ పోషణ పద్ధతులలో పశువులలో దిగుబడిపై చర్చా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త, కెవికె అధి నేత డాక్టర్ యం.బాలకృష్ణ సేంద్రియ వ్యవసాయ విధానం ఆవశ్యకత గురించి వివరించారు. చిరుధాన్యాల సంస్థ నుండి విచ్చే సిన డాక్టర్ బి. సుబ్బారాయుడు, డాక్టర్ శ్యాంప్రసాద్, డాక్టర్ ఉమాకాంత్ చిరుధాన్యాల రకాలు, మేలైన జొన్నల పశుగ్రాసాలు, పోషక యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఊటకూరు ఏఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ భాగవత ప్రియ వరి, శనగ, మినుము రకాలు, విత్తన శుద్ధి, పోషక యాజమాన్యం, సస్య రక్షణ పద్ధతుల గురించి వివరించారు. శాస్త్రవేత్త ఫిరోజ్ హుస్సేన్ చీని, నిమ్మ లో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ, యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేశారు. ప్రొద్దుటూరు వెటర్నరీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ విజయ్ కుమార్ శాస్త్రీయంగా పశు పోషణ పద్ధతులు, కృత్రిమ గర్భధారణ, మేలైన పశు గ్రాసాలు, అధిక పాలదిగుబడి పద్ధతులు, పశువులలో వచ్చే రోగాల నివారణ, టీకా మందుల గురించి తెలిపారు. కడప ఆత్మ బీటీఎం చెన్నకేశవ రైతులకు ఇచ్చే వివిధ రకాల శిక్షణ కార్యక్రమాల గురించి తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల విఏఏ, విహెచ్ ఏ, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



కలసపాడు మేజర్ న్యూస్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితిష్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేయడం జరిగింది. మంగళవారం కలసపాడు మండలం లోని రాజుపాలెం గ్రామపంచాయతీ బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందినక చలసాని తిరుపాల్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ 45350 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రితిష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గం లోని ఎంతోమందికి వైద్య నిత్య రిలీఫ్ ఫండ్ చాలావరకు సద్వినియోగ పడిందని అర్థం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలసపాడు మండలం తెలుగుదేశం నాయకులు సాధనకారి రంతు, అన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి కాసిం పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి బి రోశిరెడ్డి పాల్గొన్నారు

## నిరాశ్రయుల మధ్య బాలకృష్ణ జన్మదిన వేడుక



కడప రూరల్ మేజర్ న్యూస్: స్వర్గీయ నందమూరి తారక రామారావు తనయుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 65వ జన్మదిన వేడుకను, టిడిపి రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గోవర్ధన్, హరి ప్రసాద్‌ను భారీ కేక్ కట్ చేసి నందమూరి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రి నటనను పునికి పుచ్చుకొని, సినీ, రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు. ప్రతి జన్మదిన వేడుకలు నిరాశ్రయుల మధ్య నిర్వహించి, అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసి, పలువురికి భోజనం అందించడం ఆలవాయితీగా నిర్వహిస్తున్నామని అన్నారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు ఆంకాంక్షించారు. అనంతరం నిరాశ్రయులకు పెద్దఎత్తున అన్న దాన కార్యక్రమం చేపట్టి, నిరాశ్రయులకు, పేదలకు భోజనాన్ని వడ్డించారు. కార్యక్రమంలో అమీర్, కాసిం, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



చాపాడు మేజర్ న్యూస్ : బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జిఎంఎస్ లక్ష్మీకళ అన్నారు. మంగళవారం సోమాపురం సచివాలయ సిబ్బంది మరియు అంగన్వాడీ సిబ్బందితొ కలిసి మోరాయిపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల సమస్య పరిష్కారం, మైనర్ల సంక్షేమాన్ని ప్రోత్సాహించేందుకు వీలుగా ప్రభుత్వం 2006లో బాల్య వివాహాల నిషేద చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. జిల్లాలో ఇంకా అక్కడక్కడ బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. బాల్య వివాహాల వలన బాలికల విద్య,రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. 1875 చట్టం ప్రకారం మైనర్ అంటే దేశంలో నివసించే ప్రతీ వ్యక్తి పద్దెనిమిది ఏళ్లు వయస్సు పూర్తి కాగానే మేజర్ అవుతారన్నారు. 18 ఏళ్లు నిండిన స్త్రీ, 21 ఏళ్లు నిండిన పురుషుడు వివాహానికి అర్హుడన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినా, ప్రోత్సహించినా రెండేళ్ల వరకు జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనపై క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రెడ్డి కుమారి, అంగన్వాడీ కార్యకర్త అరుణ, సచివాలయ సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్ 2025 అవార్డు అందుకున్న వసీమ్ హుస్సేన్




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: కలెక్టర్ చేతుల మీదుగా ప్రొద్దుటూరు మాజీ సైనికుని కుమారుడు వసీమ్ హుస్సేన్ షైనింగ్ స్టార్స్ 2025 అవార్డు అందుకున్నాడని డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ ప్రెసిడెంట్ నేట్ల బాల వీరారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన షైనింగ్ స్టార్స్ 2025 కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రమైన కడప నదరంలోని మాదవీ కన్వెన్షన్ సెంటర్ నందు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మాజీ సైనికుడు డి దస్తగిరి కుమారుడు దూదేకుల వసీమ్ హుస్సేన్ 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన కారణంగా మెడల్, ప్రశంసా పత్రం 20 వేల రూపాయల నగదు బహుమతిని అందుకోవడం సంతోషకరమన్నారు. దూదేకుల వసీమ్ హుసేన్ ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# 12 న జిల్లాస్థాయి సీనియర్ అథ్లెటిక్స్ పోటీలు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఈ నెల 12 గురువారం అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆట స్థలంలో బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సీనియర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా అథ్లెటిక్స్ ప్రెసిడెంట్ బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ కార్యదర్శి వై అహ్మర్ భాషా ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలలో సీనియర్ విభాగంలో స్త్రీ పురుషులకు 100, 200, 400, 800 మీటర్ల లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్కస్‌త్రో జిల్లాస్థాయి పందెలు వుంటాయని వివరించారు. ఇందులో కడప జిల్లా వారు ఎవరైనా పాల్గొనవచ్చునని, ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని జూన్ నెల 14,15వ తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో నిర్వహించబడే స్టేట్‌సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌కు ఎంపీగా చేపడుతారని పేర్కొన్నారు. ఇందులో పాల్గొనే వారు 18 సంవత్సరాలు వయసు నిండిన వారు మాత్రమే పాల్గొనవలెనని, వయస్సు ధ్రువీకరణ కొరకై ఆధార్ కార్డు తమ వెంట తెచ్చి నిర్వాహకులకు సమర్పించవలసి ఉంటుందని తెలియజేశారు. విజేతలకు ప్రశంసాపత్రాలు బహూకరించబడతాయన్నారు. వివరాలకై 9949686586, 8019880995 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# కొమ్మినేని అరెస్టు అప్రజాస్వామికం

## డా.ఎన్ తులసిరెడ్డి

వేంపల్లె మేజర్ న్యూస్: జర్నలిస్ట్, యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు అప్రజాస్వామికం అని ఏపి కాంగ్రెస్ కమిటీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. సాక్షి టీవీ చర్చా వేదికలో విశ్లేషకుడు కృష్ణంరాజు అనుచిత వ్యాఖ్యలు చేయడం గర్హనీయం.. అతని మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుని అరెస్ట్ చేయడం సమంజసం కాదని, ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు పెట్టడం అన్యాయమని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. అనుచిత వ్యాఖ్యలు సాక్షి టీవీ చానెల్ లో ప్రసారం అయ్యాయి, కావున సాక్షి టీవీ యాజమాన్యం అమరావతి మహిళలకు క్షమాపణ చెప్పాలన్నారు. టిడిపి శ్రేణులు సాక్షి కార్యాలయాల మీద రాళ్లు, కోడిగుడ్లతో దాడి చేయడం, గేట్లు ఎక్కడం, దుమకడం అప్రజాస్వామికమని తులసిరెడ్డి విశ్లేషించారు.

# నిత్యాన్నదానానికి దాతల విరాళం

## గండి దేవస్థానం ఇఓ వెంకట సుబ్బయ్య



చక్రాయపేట మేజర్ న్యూస్: శ్రీగండి వీరాంజనేయ స్వామి దేవస్థానం నిత్యాన్న దానానికి దాతలు విరాళాలు అందజేసినట్లు ఇఓ జె.వి. సుబ్బయ్య అన్నారు. మంగళవారం ప్రొద్దుటూరుకు చెందిన ఆదెం నారాయణ రెడ్డి, కళావతి కుమారుడు హేమకుమార్ రెడ్డి రూ. 50,116లు, తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి కొత్త కండ్రిగ గ్రామానికి చెందిన కంబం సుధాకర్ రెడ్డి, సంగీతల కుమారుడు వి.సుబ్బారెడ్డి, కుమార్తె నందిత రెడ్డి రూ. 50,116లను విరాళంగా అంద జేసినట్లు వెల్లడించారు. వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు కేసరిస్వామి, దేవస్థానం మాజీ చైర్మన్ కె.వెంకట స్వామి పాల్గొన్నారు.

# మోడీ పాలనలో ఏపికి తీరని అన్యాయం

## 11 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం చేసిన అదనపు అప్పు రూ. 140 లక్షల కోట్లు

## ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి

వేంపల్లె మేజర్ న్యూస్: 11 ఏళ్ల నరేంద్రమోడీ మోడీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసిరెడ్డి ధ్వజమెత్తారు. అలాగే 1947 నుంచి 2014 వరకు 12 మంది ప్రధానుల కాలంలో కేంద్ర ప్రభుత్వం రూ. 46 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. అయితే 2014 నుంచి 2025 వరకు 11 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వ అదనపు అప్పు రూ. 140 లక్షల కోట్లు అన్నారు. ప్రపంచ నాల్గో ఆర్థిక శక్తిగా ఎదిగామని బిజెపి చెప్పడంలో వాస్తవం లేదన్నారు. ప్రపంచ దేశాల సంతోష సూచికలో భారత్ 144 స్థానం, ఆకలి సూచికలో 124 స్థానం, సుస్థిరాభివృద్ధి సూచికలో 117 స్థానం ఉందన్నారు. మానిటరీ ఫండ్ 2025 నివేదిక ప్రకారం 188 దేశాల్లో తలసరి ఆదాయం 2878 డాలర్లతో భారత్ 136వ స్థానంలో ఉందన్నారు. రూపాయి విలువ పాతాళానికి పడి పోయిందని, డాలర్‌కు 87 రూపాయలు ఉన్నట్లు తెలిపారు. విదేశాంగ విధానంలో ఘోరంగా వైఫల్యం చెందిందని, భారతవలసదారుల విషయంలో అమెరికా అమానుషంగా ప్రవర్తించిందన్నారు. చేతులకు బేడీలు, కాళ్లకు గొలుసులు వేసి పంపిందన్నారు. అయినప్పటికీ కూడా మోడీ ప్రభుత్వం పల్లెత్తు మాట మాట్లాడ లేదన్నారు. భద్రతా వైఫల్యం కారణంగా పహాల్గాంలో 26 మంది పర్యాటకులు చనిపోయారన్నారు. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేకహోదా, రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ అమలు కాలేదన్నారు. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్, దుగరాజపట్నం ఓడరేవు నిర్మాణం కాలేదని, పోలవరం ప్రాజెక్టు నత్తనడకన సాగుతోందన్నారు. 9,10 షెడ్యూల్ ల్లోని సంస్థలు రాష్ట్రానికి రాలేదని, రాజధానికి కేంద్రం గ్రాంట్ ఇవ్వలేదన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే మోడీ ప్రభుత్వ 11 ఏళ్ల పాలన దేశానికి, రాష్ట్రానికి చీకటి యుగమని తులసిరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు.

# పత్రికా సంస్థలపై దాడి చేయడం అప్రజాస్వామీకం

## ఎర్రగుంట్ల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రాజారెడ్డి



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ప్రజాస్వామ్యం లాంటి భారతదేశంలో ప్రతి పౌరుడికి స్వేచ్ఛ హక్కును కల్పిస్తూ వచ్చింది. అలాంటి ప్రజాస్వామ్య దేశంలో వాస్తవాలను నిర్భయంగా రాసే పత్రిక సంస్థలపై దాడి చేయడం ప్రజాస్వామ్యం అని ఎర్రగుంట్ల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రాజారెడ్డి తెలియజేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎర్రగుంట్లలో మాట్లాడుతూ రాజకీయ పరంగా సమస్యల పరంగా చానల్స్ డిబేట్లను పెట్టడం సర్వసాధారణం అన్నారు. సాక్షితో పాటు ఈనాడు, ఆంధ్రజ్యోతి, మిగతా చానల్స్ రాజకీయ నాయకులతో డిబేట్లు నిర్వహిస్తూ ఉంటారు. ఇందులో అనేక రకమైన అంశాలను మేధావులను పిలిపించి రాజకీయ విశ్లేషకులు సీనియర్ జర్నలిస్టులతో నిర్వహిస్తూ ఉంటారు. ఇలాంటి డిబేట్‌లో అమరావతి రాజధానికి సంబంధించి విశ్లేషకులలో ఒక ఆయన చేసిన అనుచిత వాక్యాలను సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం సాక్షి మీడియాపై వ్యక్తిగత కక్ష్యతో పత్రిక సంస్థపై దాడులు చేయడం హేమమైన చర్యనే ఆయన ఖండించారు. గతంలో పలు చానల్స్ లో డిబేట్లు పెట్టినప్పుడు వైఎస్ఆర్ కుటుంబం వ్యక్తిగతంగా కొందరు విమర్శించారని ఆయన గుర్తు చేశారు. ఏది ఏమైనా పత్రికా స్వేచ్ఛను భంగపరిచే విధంగా దాడులు చేయడం , నష్టం కలిగించడం అప్రజాస్వామ్యమని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం

## 18 సంవత్సరాలు దాటిన తర్వాత వివాహాలు చేయాలి

## ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి



దువ్వూరు, మేజర్ న్యూస్ : బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, బాలికలకు 18 సంవత్సరాలు దాటిన తర్వాతే వివాహం చేయాలని దువ్వూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి పేర్కొన్నారు. కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపెయిన్ ముగింపు కార్యక్రమం లో భాగంగా మంగళవారం దువ్వూరు మండల కేంద్రంలోని వివేకానంద స్కూల్ నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ మేనెల 2వ తేదీ నుంచి జూన్ 10 వ తేదీ వరకు కిషోరి బాలికలకు సమ్మర్ క్యాంపియన్ లో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అలాగే బాల్య వివాహాల నిర్మూలన గురించి ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయడం నేరమని, నిబంధనలు ఉల్లంఘించి బాలికలకు వివాహాలు చేస్తే దానికి తగిన శిక్ష చట్టప్రకారం ఉంటుందని చిన్న వయసులో వివాహం చేసుకోవడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ అమ్మాయిలు చదువుకుని ఆర్థికంగా ఎదగాలని,ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిస్తే సమాచారం ఇవ్వాలని చైల్డ్ హెల్ప్ లైన్ ఉమెన్ హెల్ప్ లైన్ గురించి చెప్పడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమం మండల పరిధిలోని ఏఎస్‌పల్లి, చల్లబసాయపల్లె, యర్రబల్లె సచివాలయాల పరిధిలో నిర్వహించడం జరిగింది. అనంతరం కిషోరి బాలికలు వారి తల్లిదండ్రులతో ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి బాల్య వివాహాల గురించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. కార్యక్రమంలో ఆయా గ్రామాల జి ఎం ఎస్‌కేలు, ఏఎన్ఎంలు,అంగన్వాడి కార్యకర్త లు, డ్వాక్రా యాని మేటర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ ఆయాలు, కిషోరి బాలబాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలపై కదం తొక్కిన మహిళలు

## సంధ్యా సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ

కడప రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించి, జగన్ పత్రిక, చానల్ ప్రసారాలను ప్రభుత్వం నిలుపుదల చేయాలని మహిళలు పెద్ద ఎత్తున మంగళవారం సంధ్య సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, కదంతొక్కారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి అమరావతి వేశ్యల రాజధానిగా మాట్లాడడం దుర్మార్గ మన్నారు. ఐదేళ్లు అధికారంలో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసి, ప్రజాసంక్షేమాన్ని విస్మరించి, అధికారులను జైల్లోకి పంపిన ఘనత వైసీపీది అని మండిపడ్డారు.



# శ్రీ శ్రీ శ్రీ భీమేశ్వర స్వామి పార్వతి దేవి కళ్యాణ మహోత్సవం



పెండ్లిమర్రి మేజర్ మండలానికి చెందిన వేలూరుపాడు గ్రామంలో 11వ తేదీ బుధవారం నాడు శ్రీ శ్రీ శ్రీ భీమేశ్వర స్వామి పార్వతీదేవిల కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా జరగబోతున్న దని ఆలయ కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది. 11న ఉదయం 5:15 నిమిషముల నుండి రుద్రాభిషేకం, అలంకరణ, గణపతి హెూమం రుద్ర హెూమం తదుపరి ఉదయం 9 5 నిమిషాలకు స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుగు నని,, తదుపరి ఉదయం 11:30 నిమిషాలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరుగు తుందని,, మధ్యాహ్నం 1:30 నిమిషముల నుండి గురువు మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గొప్ప కోలాట కార్యక్రమం జరుగు తుందని, తదుపరి మధ్యాహ్నం రెండు గంటల నుండి సీనియర్ వృషభ రాజములచే బండలాగుడు పోటీలు నిర్వహింప బడతాయని, రాత్రి 7:30 కు స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని రాత్రి 9 గంటలకు మణికంఠ ఈవెంట్స్ బద్వేలు, నెల్లూరు వారిచే పాట కచేరితో కార్యక్రమం ముగుస్తుందని తెలు పుతూ, భక్తాదులందరూ విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి అను గ్రహమునకు పాత్రులు కాగలరని కోరారు.

# మహాసభల పోస్టర్ విడుదల



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్లలోని ఎలక్ట్రిసిటీ సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో, గుంటూరులో ఈనెల 14, 15 తేదీలలో జరిగే యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర 11వ మహాసభలను జయప్రదం చేయాలని మంగళవారం పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్,కార్యదర్శి సుబ్బరాజాలు ఇరువురు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో ప్రాణాలతో చెలగాట మాడుతూ ప్రజలకు, రైతులకు అనుసంధానంగా 24 గంటలు విద్యుత్ రంగంలో పనిచేస్తూ ఉన్నటువంటి కార్మికుల హక్కులను కాల రాస్తున్న ఈ ప్రభుత్వాలు బుద్ధి తెచ్చుకొని విద్యుత్ కార్మికుల న్యాయమైనటువంటి హక్కులను వెంటనే అమలుచేయాలని వారన్నారు. 2007లో అనేక పోరాటాలు చేసి 7200 మంది కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయడంలో సిఐటియు కీలకపాత్రపోషించిందన్నారు .గుంటూరులో నిర్వహించ నున్న ఈ మహాసభలలో విద్యుత్ ప్రైవేటీకరణ, పెరుగుతున్న ఉద్యోగుల సమస్యలు, పెండింగ్ లో ఉన్న మూడు డిఏలు, కారుణ్య నియామకాలు, ఈపీఎఫ్ టు జిపిఎఫ్, మెడికల్ పాలసీ, ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలు, కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజేషన్ వంటి సమస్యలపై చర్చించి తీర్మానం చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మైదుకూరు డివి జన్ ఉపాధ్యక్షులు దశరథ, డివిజన్ నాయకులు గుర్రప్ప ,శ్రీను , రఘురాం ,సురేష్, సభ్యులు రాజమ్మ, సలోమి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి



చెన్నూరు మేజర్ న్యూస్: బాల్య వివాహాలను తల్లిదండ్రులు ప్రోత్సహించ కుండా అరికట్టాలని చెన్నూరు ఐసిడిఎస్ సూపర్వైజర్ గుర్రమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని 1వ సచివాలయంలో కిషోరి బాలబాలికల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ గురమ్మ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం వల్ల అనర్థాలు కలుగుతాయని బాల్య వివాహాలను చేయడం, ప్రోత్సహించడం నేరమవుతుందన్నారు. అలా ఎవరైనా చేస్తే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. బాల్య వివాహాలు చేయమని తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మహిళా పోలీసులు సునంద, చంద్రకళ మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల లింగ వివక్ష అసమానతలు ఉండరాదని తెలి పారు. సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసాల భద్రత పై అవగాహన కల్పించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతూంటే సమాచారాన్ని అధికారులకు తెలపాలని సూచించారు. అంగన్వాడి కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అరికట్టేందుకు కృషి చేయాలి

## వేసవి సెలవుల కిశోరి వికాసం ముగింపులో సిడిపిఓ వి.సునీత



వేంపల్లె మేజర్ న్యూస్: బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. మంగళవారం వేసవి సెలవుల కిశోరి వికాసం కార్యక్రమాన్ని స్థానిక క్రిస్టియన్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ముగింపు సమావేశం నిర్వహిం చారు. దాదాపు 12 అంశాల పట్ల కిశోరి బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతనెల 2 నుంచి జూన్ 10 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా 11-19 మధ్య వయసు గల కిశోరి బాలికలకు ఋతుక్రమం, పరిశుభ్రత, బాలల హక్కులు, రక్త హీనత, లింగవివక్షత-అసమానతలు, విద్యా-నైపుణ్యం, సైబర్ నేరాలు, ఆర్థిక భద్రత, నాయకత్వం, సాధికారత, శారీరక వ్యాయామం-క్రీడలు, బాల్య వివాహాలు అరికట్టడం తదితర అంశాలపై అవగాహన కల్పించామని తెలిపారు. చెప్పిన ప్రతి అంశాన్ని పాటించాలని, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వీరికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి కిశోరి బాలిక వీటిని సద్వినియోగ పరుచుకుని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని కోరారు. అలాగే ఈ సమావేశంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తీర్మానించి మానవహారం, ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ స్వర్ణలత, మాజీ ఎంపిటిసి నాగన్న, మహీళా పోలిస్ అర్చన, ఏఎన్ఎంలు దేవి, లక్ష్మిదేవి, అంగన్వాడీ సహాయకురాలు వెంకట సుబ్బమ్మ పాల్గొన్నారు.

# 20న ఉచిత సంతాన సాఫల్య శిబిరం

వేంపల్లె మేజర్ న్యూస్: ఈనెల 20వ తేదీన అవోపా, అవోపా మహిళా విభాగం ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు బైరిశెట్టి సునీల్ కుమార్, పచ్చిపులుసు ప్రవీణ అన్నారు. స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ఉచిత శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. కడప నగరానికి చెందిన ప్రముఖ సంతాన సాఫల్య నిపుణులు డాక్టర్ సామసుధ చే స్త్రీ లకు సంబంధించిన గైనిక్ సమస్యలకు ఉచిత వైద్య సేవలతో పాటు మందులు పంపిణీ చేయనున్నట్లు వారు వెల్లడించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలతో పాటు గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని కోరారు.

# 14న తవ్వారిపల్లెలో భక్తవీరాంజనేయ స్వామి తిరునాళ్ళ



ఖాజీపేట మేజర్ న్యూస్ ఈనెల పదునాలుగవ తేదీ శనివారం నాడు ఖాజీపేట మండలపరిధి లోని తవ్వారిపల్లె లో వెలసిన భక్త వీరాంజనేయ స్వామి తిరునాళ్ళను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గతనెల 22న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని అభయాంజనేయ స్వామి వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు కానీ అకాల వర్షాల కారణంగా స్వామివారికి పూజాదికాలు మాత్రమే నిర్వహించి తిరునాళ్ళ ఉత్సవా లను జూన్ పదునాలుగవ తేదీ కి వాయిదా వేశామని కమిటీ వారు పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఈ తిరుణాల ఉత్సవాలలో భాగంగా శనివారం నాడు అర్చకులు లక్ష్మీ మధుసూధన శర్మ గారి ఆధ్వర్యం లో ఉదయం ఐదు గంటలకు పంచామృత అభిషేకము ఎనిమిది గంటలకు ప్రత్యేక పూల అలంకరణ తొమ్మిది గంటలకు తీర్థ ప్రసాద వితరణ పది గంటలకు నవగ్రహ పూజ గణపతి హెూమము సాయంత్రం ఏడు గంటలకు స్వామివారి గ్రామోత్సవం ఉండునని, మధ్యాహ్నం పన్నెండు గంటల నుండి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని సాయంత్రం ఏడు గంటలకు గ్రామో త్సవం ఉండునని కమిటీ ఛైర్మన్ సందుల నాగ శివారెడ్డి తెలియ జేశారు. గురువారం ఉదయం ఏడుగంటల నుండి సేద్యపు ఎద్దులకు బండ లాగుడు పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోటీలో గెలుపొం దిన వృషభరాజములకు మొదటి బహుమతిగా 40 వేల రూపాయలు, రెండవ బహుమతిగా 30వేల రూపాయలు, మూడవ బహుమతిగా 20వేల రూపాయలు, నాలుగవ బహుమతిగా 10 రూపాయలు, ఐదవ బహుమతిగా 8 వేల రూపాయలు, ఆరవ బహుమతిగా 5వేల రూపాయలు, ఏడవ బహుమతిగా మూడు వేల రూపాయలు ఎని మిదవ బహుమతిగా రెండువేల రూపాయలు అంద జేయ నున్నట్లు కమిటీ వారు తెలిపారు. విలేఖర్ల సమావేశంలో ఆలయ కమిటీ ఛైర్మన్ సందుల శివానంద రెడ్డి , కార్యవర్గ సభ్యులు తిప్పిరెడ్డి వీరారెడ్డి, తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, చిన్న వీరన్న, ములపాక నరసింహారెడ్డి, జంపన శేషారెడ్డి, సందుల నాగిరెడ్డి, కాటయ్య గారి రామ చంద్రారెడ్డి, సందుల రామిరెడ్డి పాల్గొన్నారు

# యోగ ఆసనాలతో మనిషికి ఆరోగ్యం



పులివెందుల మేజర్ న్యూస్ ప్రతి మనిషి జీవితంలో యోగ ఆసనాలు చేయడం వలన ఆరోగ్య కరంగా జీవించవచ్చునని గురూజీ వెంకట్రామి రెడ్డి పేర్కొన్నారు ఈ కార్య క్రమాల్లో భాభాగంగ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ డి. రాముడు ప్రజారోగ్య సిబ్బందికి యోగా గురువు వెంకట్రామ్ రెడ్డితో యోగా గురించి తెలియజేయించి వారితో పలు యోగా ఆసనాలు వేయించారు. మరియు సాయంత్రం మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం నందు యోగా గురువు వెంకట్రామ్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్లిన అధికారికి ఘన సన్మానం



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసి బదిలీపై వెళుతున్న, బొల్లు సుజనేంద్రకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, మండల అభివృద్ధి అధికారి, వెంగమునిరెడ్డి ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన అధికారికి ఘన సన్మానం చేపట్టి అనంతరం వారు మాట్లాడుతూ కార్యాలయంలో తన సేవలను ప్రజలకు అధికారులకు అందించారని తను బదిలీపై సిద్ధవటం మండలం భాకరాపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌కు బదిలీపై వెళ్లడం కొంత బాధాకరమైనని అయితే ప్రభుత్వ ఉద్యోగాలకు బదిలీలు, తప్పనిసరి ఉంటాయని ఆయన తెలిపారు. మండల ప్రజా పరిషత్ పరిపాలన అధికారి డి.మల్లికార్జున, ఏపీవో హరికృష్ణ మాట్లాడుతూ సుజనేంద్ర అందరితో స్నేహభావాలు పెంచుకొని అటు ప్రజలతో నాయకులతో అధికారులతో కలిసి మెలిసి తన ఉద్యోగం పనిచేసేవాడని ఈరోజు బదిలీపై వెళ్లడం బాధాకరమైన అన్ని వారు పేర్కొన్నారు అనంతరం ఆయనకు పూలమాలతో, శాలవలతో సత్కరించారు, కార్యక్రమంలో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, ఇంజనీర్ అసిస్టెంట్, సుధీర్ కుమార్ రెడ్డి, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చౌడేశ్వరిదేవికీ ప్రత్యేక పూజలు

### తీర్థ ప్రసాదాలు అందజేత



వేంపల్లె మేజర్ న్యూస్: మండలం లోని తాళ్లపల్లి గ్రామంలో ఉన్న చౌడేశ్వరిదేవికీ టిడిపి జిల్లా కార్యదర్శి జయ రామిరెడ్డి, పులివెందుల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఆలయాన్ని సందర్శించి, అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే ఆలయ అర్చకుడు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం దుగ్గన్నగారిపల్లి చెందిన టిడిపి నాయకుడు యోగానంద రెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితో పాటు గంగరాజు, ధనుంజయ, జయరాం, రాజు, రవి, అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## స్మశానం ఆక్రమించిన భూమిని స్వాధీనంలోకి తీసుకోండి

### స్మశానం భూమిని పరిశీలించిన ఆర్‌డిఒ చంద్రమోహన్



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారి మఠం మండలం సొమిరెడ్డిపల్లె పంచాయతీ స్థానిక బ్రహ్మంగారి మఠం లో ఉన్న 10.5 ఎకరాల స్మశానంలో ఆక్రమించుకున్న వారిని వెంటనే ఖాలి చేపించి బౌండరీలు వేసి ప్రభుత్వ అధీనంలోకి తీసుకోవాలని స్థానిక తహసీల్దార్‌కు భాద్యతలు అప్పచెప్పి న బద్వేల్ ఆర్ డి ఒ చంద్ర మోహన్. వివరాలలోకి వెళితే బ్రహ్మంగారి మఠం లోని అన్ని కులాలకు కలిపి ప్రభుత్వం వారు దాదాపు 40 సంవత్సరాల మునుపే స్మశానం కోసం 10.5 ఎకరాల భూమిని ఏర్పాటు చేసింది అయితే రాను రాను భూముల రెట్లు పెరగటంతో కొందరి కబ్జా రాయుళ్ళ కన్నుపడి ఆక్రమించుకొని చుట్టూ కంచ ఏర్పాటు చేసుకొని వ్యవసాయం చేయడం మొదలు పెట్టారు.

**ఫలించిన గ్రామస్తుల కల**

స్మశానంను ఆక్రమించుకున్న వారిని ఖాలీ చెపించడం కోసం స్థానిక గ్రామస్తులు కుల మతాలకు అతీతంగా కొన్ని సంవత్సరాల నుండి పోరాటం చేసి, కోర్టుల నుండి అనుమ తులు తెచ్చినా రాజకీయంగా బలంగా ఉన్న ఆక్రమిత దారులు, డబ్బు బలంతో, రాజకీయ బలంతో, అధికారులను బెదిరిస్తూ వచ్చారు, చివరకు సమస్య తారా స్థాయి కి చేరడంతో బద్వేల్ ఆర్‌డిఒ చంద్ర మోహన్ వచ్చి స్మశాన భూమిని పరిశీలించి, ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని మండల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సునీల్ కుమార్ కూడా పాల్గొన్నారు.



## వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ రాజకీయాలు



కడప - మేజర్ న్యూస్ రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మాజీ డిప్యూటీ సీఎం, పీఏసీ సభ్యులు ఎస్.బి.అంజాద్ భాష ఆరోపించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో నందు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో డైవర్ట్ రాజకీయాలకు చంద్రబాబు అంబాసిడర్. సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు ను అక్రమంగా అరెస్ట్ చేశారు. 5 దశాబ్దాల పాటు జర్నలిజం రంగంలో ఉన్న ఆయనను ఎలా అక్రమంగా అరెస్ట్ చేసారో ప్రజలు చూసారు. ఆయన అరెస్ట్ ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖండిస్తుంది. నికచ్చిగా, నిజాలను నిర్భయంగా బయట పెట్టడమే కొమ్మినేని నైజం. 2014 లో టీడీపీ అధికారంలోకి వచ్చాక అప్పట్లో చంద్రబాబు వైఫల్యాలను బయట పెట్టారు. కావాలని సాక్షి సంస్థ పై, కొమ్మినేని శ్రీనివాసరావు పై అక్రమంగా కేసులు పెట్టారు. ఇచిన హామీలు నెరవేర్చకుండా డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని ఎస్.బి.అంజాద్ భాష ఆరోపించారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వం పై ఎన్నో దుష్ప్రచారం చేశారు. పచ్చ మీడియా అనేక సార్లు జగన్ పై, ప్రభుత్వం పై తప్పుడు వార్తలతో దుమ్మెత్తి పోశారు. కానీ ఏరోజు జర్నలిస్టులపై కేసులు పెట్టలేదు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు.. రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్కడికి వెళ్ళాడో అర్థం కావడం లేదు. పదవ తరగతి పరీక్షల్లో అనేక వైఫల్యాలు బయట పడ్డాయి. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అన్ని విధాలుగా వైఫల్యం చెందాడు. మహిళలకు రక్షణ లేదు కానీ, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పై ఎందుకు స్పందించరు..?. సీఎం చంద్రబాబు నాయుడు డైవర్శన్ రాజకీయాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, శ్రీరంజన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తోటా కృష్ణ, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి జాఫుల్లా, సుభాన్,నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు కంచుపాటి బాబు, తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి..!

### రూ. లక్షల విలువ చేసే పరికరాలు నిరుపయోగంగా మారిన వైనం..
### వ్యాయామ పరికరాలను ప్రజా వినియోగంలోకి తీసుకురావడంలో విఫలం..
### ప్రచార ఆర్భాటాలకే పరిమితమైన యోగాంధ్ర కార్యక్రమం - ఎడివైఎఫ్ఐ డిమాండ్



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** స్థానిక పాత మున్సిపాలిటీ కార్యాలయం నందు మంగళవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ( డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పర్య టించి నిరుపయోగంగా ఉన్న బహిరంగ వ్యాయామ పరికరాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ 2014లో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా పట్టణ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసి బద్వేలు మున్సిపాలిటీ కేటాయించిన బహిరంగ వ్యాయామ పరికరాలను ప్రజా వినియోగంలోకి తీసుకురావడంలో స్థానిక మున్సిపల్ అధికారులు పాలకవర్గాలు పూర్తిగా వైఫల్యం చెందాయని, వ్యాయామ పరికరాలను సరైన ప్రదేశంలో ఏర్పాటు చేయకుండా మూలన పడేయడంతో అవి తృప్పుబట్టి పోయాయని, కేంద్ర ప్రభుత్వ పిలుపుమేరకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు శారీరకంగా, మానసికంగా ఉత్తేజంగా ఉండుటకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం బద్వేలు మున్సిపాలిటీలో ప్రచార ఆర్భాటాలకే పరిమితమైందని విమర్శించారు. నిజంగా ప్రజా ఆరోగ్యం పై చిత్తశుద్ధి ఉంటే మున్సిపాలిటీలో నిరుపయోగంగా ఉన్న బహిరంగ వ్యాయామ పరికరాలను ప్రజా వినియోగంలోకి తీసుకురావడంలో తగిన శ్రద్ధ చూపాలని తెలియజేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష-కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్, ఉపాధ్యక్షులు యస్.ప్రవీణ్ కుమార్, యువరాజు, సహాయ కార్యదర్శి నరసింహ నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పాలకొండు రాజశేఖర్ రెడ్డి

అట్లూరు, మేజర్ న్యూస్: హిందూపురం ఎమ్మెల్యే , తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్, నటసింహం పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ 65వ జన్మదినం సందర్భంగా మంగళవారం ఆయనకు అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు చారిత్రక, జానపద, పౌరాణిక పాత్రలు పోషించి కోట్లాది ప్రేక్షకుల మెప్పు పొందిన కథానాయకుడిగా మరోవైపు ప్రజా జీవితంలో భాగంగా హిందూపురం ప్రజలకి నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సేవలో నిమగ్నమై వారికి అన్ని రకాలుగా ఆసరాగా నిలుస్తూ బసవతారకం హాస్పిటల్ ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందజేస్తూ తండ్రికి తగ్గ తనయుడుగా కోట్లాది ప్రజల చేత అభిమానాన్ని పొందిన మీరు ఆయురారోగ్యాలతో ఆనందంతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని పేర్కొన్నారు

## విద్యార్థులకు చెక్కుల పంపిణీ



చెన్నూరు మేజర్ న్యూస్: ప్రభుత్వం నుంచి షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డులు అందుకున్న 5 మంది విద్యార్థులకు మండల విద్యా శాఖ అధికారి గంగిరెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులలో ఉత్సాహం నెలకొల్పేందుకు ఏర్పాటు చేసిన ప్రతిభా అవార్డులో భాగంగా చెన్నూరు మండలం నుంచి ఐదు మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 20000 చొప్పున ప్రభుత్వం అందజేసిన చెక్కులను మంగళవారం ఎంఈఓ కార్యాలయంలో చిన్నమ్మాచుపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఒక అమ్మాయి,అర్ అర్ పాఠశాలకు చెందిన ముగ్గురికి ఎంఈఓ గంగిరెడ్డి విద్యార్థులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.